# అందం

వి.ఎం.ఎస్. స్వాతి



“అమర్ వాళ్ళ నాన్న బావుంటాడు కదూ మమ్మీ?”

కూతురు వేసిన ప్రశ్నకు ఔనన్నట్లుగా తలూపింది ఊర్వశి. కడుపులో పెరుగుతూన్న తన మూడో బిడ్డ కోసం ఇప్పట్నుంచే స్వెట్టర్ అల్లుతూ.

అంతటితోనే లావణ్య ఊరుకొనుంటే ఏ సమస్యా లేకపోను....

“మరి మా డాడీ అలా ఉండడేం మమ్మీ” అంటూ తన పసివయస్సు చాపల్యాన్ని మరికాస్త బయటపెట్టింది.

ఊర్వశి ఊహించని ప్రశ్నఅది.

అలా కూతురు అడగ్గానే వెంటనే ఆమె ముఖం వివర్ణమైంది.

లావణ్య చెప్తున్నట్లు నిజంగానే అమర్ వాళ్ళ నాన్న బావుంటారు. అతనితో పోలిస్తే తన భర్త అట్టేరూపసి కాదు. ఆమాటకొస్తే తనేమాత్రం అందగత్తెనో?

పెళ్ళికిముందు ఎన్ని కలలుకన్నదో. నవమన్మథునివంటి భర్త కావాలనో! ఆ కలలకు సరిజోడు కుదరక ఎన్నో సంబంధాల్ని తృణీకరించాల్సి వచ్చింది.

చివరికి జరిగిందేమిటీ?

ఇరుగూ పొరుగూ సూటిపోటి మాటలూ తనకన్నా చిన్నవయసునేస్తాలకే పెళ్ళిళ్ళై ఇద్దరేసీ. ముగ్గురేసీ పిల్లలూ....

ఆనైరాశ్యంలో అష్టమ సంబంధంగా కిరీటి తటస్థించాడు. అతని అందచందాలు చూసేపాటి వ్యవధి లేకపోయింది.

ప్రభుత్వానికెలా పంజాబు పీడ ఓ సమస్యలా పరిణమించిందో అలాగే తన పెళ్ళి సమస్యపట్ల కన్నవారూ విసిగి. వేసారి ఇంకాస్తే సతమతంకాలేక కిరీటి సంబంధాన్నే స్థిరపర్చారు. తన మెడలువంచి, అతనికి కట్టబెట్టారు.

ఆ మరుసటి ఏటే రవి కడుపునపడ్డాడు.

తర్వాతదే ఈ పిసింద్రీ లావణ్య!

ఇంత లేతవయస్సునుంచే దీని మనసులో విషబీజాలు నాటుకోవడం మంచిదికాదు. అలాగనే కూతురికి అనునయంగా బోధించింది ఊర్వశి. తప్పమ్మా! అలా నాన్నగార్ని అనకూడదు! మేడిపండుసంగతి నీకు తెలుసుగా...." అంటూ- ఎదుటివారికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయనే ఫక్కీలో కూతురికైతే నాలుగు నీతివాక్యాలు వల్లించిందేకానీ-

తన స్వగతానికొస్తే....

అమర్ వాళ్ళ నాన్న. విజయ్‌స్ఫురధూపాన్ని చూసినప్పుడల్లా మనసు అదుపు తప్పుతూంటుంది.

అది సంసార స్త్రీకి తగదు! కట్టుకున్న మగవాడు ఎలాంటివాడైనా, వాడితోనే వెళ్ళమారాలి! అప్పుడే జీవితం ధన్యమని ఓపక్క అంతర్వాణీ మేలుకొలుపు!

అలాంటి క్షణక్షణ చిత్తం కలిగిన తనకు పుట్టిన లావణ్యా. సౌందర్యోపాసన బుద్ధులే పుణికిపుచ్చుకోవడంలో వింతకూడానా?

ఊర్వశి అంతరంగం అలాఉంటే· ఇక లావణ్య పరిధిలో— తనేం తప్పుగామాట్లాడిందనో· ఈ మమ్మీ పెద్ద పెద్ద మాటలంటూందీ!? తను మళ్ళీ నోరువిప్పితే ఇంకా ప్రోలాంగ్ హేమరింగ్ ఎక్కడ భరించాల్సి వస్తుందోనని కిక్కురు మనలేదు

బిక్కుబిక్కు మంటూ తల్లికేసి కళ్ళప్పగించింది.

“వెళ్ళి ఆడుకో ఫో!” అంటూ అప్పుడే కాస్త విసురు చూపించింది ఊర్వశి. వెంటనే అవతలకి నడుస్తున్న కూతురిని చూస్తూ ఇలా తలపోసింది” ఇలాంటి మాటలెప్పుడూ నా ముందు ప్రస్తావించకుండా దీనికి ఇవ్వాడిచ్చిన డోస్ చాలు. దీన్నే ఎవరైనా “నీవేం బావులేవు” అంటే ఎంత బాధపడుతుందీ!?

ఆ రాత్రి....

భర్త కౌగిల్లో ఊర్వశికి సాయంత్రం జరిగిన తలపుకొచ్చింది. అది భర్తకు చెప్పడమా? మానడమా? చెబితే అతని రియాక్షన్ ఎలా ఉంటుందో?

తనను ఆదరించడంలో ఎలాంటి లోపం చేయని మంచివ్యక్తికి నిజం చెప్పకపోవడం ఆత్మద్రోహంకిందే లెక్కని పరిపరి విధాల తర్కించుకుంది.

పర్యవసానంగా “ఏమండీ! సాయంత్రం

## విషాద వసంతం

## అతిశయోక్తి అనుకోక




సూరీడు లేకపోతేనేం
విరహంతో మండిపోతున్న
ఏ ప్రేమికుడి గుండెనైనా
ప్రేలాడ దీయండి ఆకాశంలో
నక్షత్రాలతో నిండిన
ఆకాశం లేకపోతేనేం
గాయాలతో తూట్లుపడిన
నా గుండెను పరవండి శూన్యంలో
దారి తప్పిన సూరీడు
ప్రజలు పాడుకునే కవి
నిజంగా కళాకవి.

నేపాట కడితే
పక్షులు వసంతాన్ని వదిలి
నా దగ్గర కొచ్చి వాలతాయి
వసంతాలు పోసిపోకుండా
నా కన్నీటి బిందువు నొకదాన్ని
కోకిల గొంతులో ఉంచి. పంపిస్తాను

## సావిరహే....

నీ తోడులేని ఈ రాత్రులను
చేదు మాత్రల్లా ఒకేసారి మింగలేను
నీ జ్ఞాపకాల నూరించుకుంటూ
చాక్లెట్ లా చప్పరిస్తాను.



మనసులోని భావాన్ని
పలికించే నాలుక
ఒక్క-కలానికే ఉంది
విషాదాన్ని వాణికించే
హృదయం
నా ఒక్కడికే ఉంది

❊ ❊

కలాల నాలుకలకు
కాగితాల బుగ్గలతోనే పని
హృదయంలో గదులన్నీ
గాయాల సిరుల అని

❊ ❊

వేదనతో మండేగుండెకు
కన్నీరే చమురు
ముక్కలైన మనసును
ప్రేమగా కాస్త నిమురు

**-రంజన్**

ఏం జరిగిందంటే- అంటూ ఆరంభించింది. ఆమె చెప్తున్నంతసేపూ కిరీటిముఖాన ఎప్పుడూ ఉండే ప్రసన్నతమినహా మరే ఫీలింగూ కనబడలేదు ఊర్వశికి.

అతని సంస్కారానికి మనసులోనే జోహారులర్పించింది ఊర్వశి. ఆ విధంగా కిరీటిలో నెలకొన్న ఉన్నత ప్రమాణాలను మరీ ప్రస్ఫుటీకరించేలా. నువ్విప్పుడు చెప్తుంటే గుర్తుకొస్తూంది ఊర్వశీ! మొన్నోమారు షైర్ కెళ్తుంటే, అమర్ వాళ్ళ మమ్మీ బావుంటుంది కదూ డాడీ! అన్నాడు రవి. దీన్నిబట్టి తేటతెల్లమైంది ఏమంటే. పిల్లలకు పొరుగు వాళ్ళ తళుకూ బెళుకుల మీదే నిష్కపటమైన దృష్టి ఉంటుంది అవి.

మన పెద్దల్లో మాత్రం అలాంటి ఊహ ఉండవా? కాకపోతే సభ్యతా, స్వాభిమానాలతో బయటపడం!" అన్నాడు.

అతని గుండెల్లో ఒదుగుతూ "ఆలూ-మగల్లో అన్యోన్యతా, పరస్పరావగాహనా లేకపోయాక ఎంత అందచందాలుండీ ఏం ప్రయోజనం లెద్దురూ.... అంది ఊర్వశి అభ్యుదయంగా, అనురాగంతో!

మనకులేని వాటి గురించి అలా పరిపెట్టుకోక చేయగలిగింది మాత్రం ఏముందిలే!" స్వగతంగా నిట్టూర్చాడు కిరీటి.